కవర్ స్టోరీ



# పల్లెకు ప్రవాస వసంతం

ఇల్లలకగానే పండుగ కాదని అందరికీ తెలుసు. కొందరు ఇల్లలికి పండుగే మర్చిపోతారు. అలా మరచిపోకుండా జీవితాన్ని పండుగ చేసుకోవాలని కలలుగనే వాళ్లు, కష్టపడేవాళ్లు కొందరే! ఆ కొందరిలోనూ అందరి బతుకూ పండుగ కావాలనుకునే మంచివాళ్లు బహు అరుదు. ఈ ఎన్నారైలు ఇలాంటి కోవకే చెందుతారు. పల్లెదాటి అమెరికా చేరినా నడిచొచ్చిన దారిని, పుట్టి పెరిగిన ఊరినీ మర్చిపోలేదు. 'మన తెలంగాణను బాగుచేసుకోవాలె' అని అమెరికా నుంచే ఉద్యమం నడిపిస్తున్నారు! 'తెలంగాణ కోసం కొట్లాడినం. రాష్ట్రం వచ్చింది. ఇగ మన ఇల్లు మనం మంచిగ చేసుకోవాలె' అని పాటు పడుతున్నారు. ఊరి బాగుకోసం, పల్లె చదువు కోసం సేవా కార్యక్రమాలతో పేద విద్యార్థులకు అండగా నిలిచిన అమెరికాలోని తెలంగాణ బిడ్డల పల్లెబాటే.. మనకు వెలుగు బాట!

... నాగవర్ధన్ రాయల